

వినుకొండ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన



ప్రకాష్‌నగర్ పార్టీ కార్యాలయంలో కేకు కట్‌చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



చిలకలూరిపేటలో అన్నదానం నిర్వహిస్తున్న మంత్రి విడదల రజిని

అభివృద్ధి ప్రదాత రాజన్న



గణపవరంలో నివాళులు అర్పిస్తున్న శ్రేణులు

- మంత్రి విడదల రజిని
- ఘనంగా రాజన్న 74వ జయంతి
- పలుచోట్ల విగ్రహాలకు పూలమాలలు
- సేవలను గుర్తుచేసుకున్న నేతలు, అభిమానులు



చిలకలూరిపేటలో కేక్ కట్ చేస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న అభివృద్ధి ప్రదాత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం డాక్టర్ వైఎస్సార్ 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి విడదల రజిని వై.ఎస్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లను అలాగే ఆటోలు కార్మికులు 200 మందికి యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు విడదల గోపీ, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్సార్



షాలెంనగర్‌లో పేద మహిళలకు గ్రైండర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: తెలుగు జాతి ఉన్నంత కాలం మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పాలన చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సారథ్యంలో డాక్టర్ వైఎస్సార్ 74వ జయంతిని నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం పట్టణంలోని ప్రకాష్ నగర్ పార్టీ కార్యాలయంలో వందల మంది నాయకులు, కార్యకర్తల సమక్షంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేకు కట్ చేశారు. అనంతరం పట్టణంలోని రామిరెడ్డిపేట పాతసమితి కార్యాలయ సెంటర్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏఏవీ రామలింగారెడ్డి ఇంటి వద్ద, కేర్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, ప్రకాష్ నగర్ రిక్షా సెంటర్, 60 అడుగుల రోడ్డులోని వినుకొండ శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు ఇంటి దగ్గర, షాలింనగర్, సీబీ కాలనీ, 34వ వార్డు బీసీ కాలనీ, 32వ వార్డు బైపాస్ రోడ్డులోని మిట్టబజారు, క్రిస్టియన్‌పాలెం వద్దనున్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ జనరంజకమైన పాలన సాగించి తెలుగు ప్రజల హృదయాల్లో సముచిత స్థానాన్ని వైఎస్సార్ పొందారని, పేదవాడు గొప్పవాడు కావాలని, రైతు రాజు కావాలని కలలుకని వాటిని సాకారం చేశాడన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, ఉచిత గృహాలు వంటి సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి అన్నీ సామాజిక వర్గాలకు న్యాయం చేశారన్నారు. ఆయన లేని లోటును ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి భర్తీ చేస్తున్నారన్నారు. షాలెంనగర్‌లో ముగ్గురికి తోపుడు బండ్లతో పాటు మహిళలకు గ్రైండర్లు బహూకరించారు. కార్యక్రమంలో పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్.ఎ.హనీఫ్, ముదిరాజు, స్వచ్ఛాంధ్ర, గిరిజన కార్పొరేషన్ల డైరెక్టర్లు ఇయం.స్వామి, ఎస్.సుజాతా పాల్, పాలపర్తి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు వేలూరి సుబ్బారెడ్డి, మాగులూరి రమణారెడ్డి, నెలటూరి మురళి, నాయకులు గంటెనపాటి గాబ్రియేలు, కందుల ఎజ్రా, మద్దిరెడ్డి నరసింహా రెడ్డి, ఎన్‌కే ఆంజనేయులు, కామిరెడ్డి నరసిరెడ్డి, హాలీవుడ్ రఘు, షేక్ నాగూల్‌మీరా, పుల్లంశెట్టి శ్రీనివాసరావు, ముడియం శేషమ్మ, సయ్యద్ ఫాతిమా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు జి.అలెగ్జాండర్ సుధాకర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎం.బాష, సీదా కృష్ణ, నాగేంద్ర, రవి పాల్గొన్నారు. రామిరెడ్డిపేటలో డాక్టర్ స్వాతి కోటిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు అభిమానులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరెలు, మగవారికి షర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డు అధ్యాపకులు వై.రాజారెడ్డి, కేర్ పబ్లిక్ స్కూలు అధినేత కోటిరెడ్డి, డి.అంకిరెడ్డి పాల్గొన్నారు.

రూరల్ పరిధిలో...

నరసరావుపేట రూరల్: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా రాజన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోటప్పకొండ యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ రెడ్ల సత్రంలో మహానేత విగ్రహానికి సత్రం కమిటీ అధ్యక్షుడు కామిరెడ్డి నర్సిరెడ్డి, కార్యదర్శి సీహెచ్ ఈశ్వరరెడ్డి, కర్నాటి సాంబిరెడ్డి, కోటప్పకొండ ఆలయ కమిటీ మాజీ సభ్యుడు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, వృద్ధాశ్రమ పెద్దలు పాల్గొన్నారు. అలాగే దొండపాడు, అల్లూరివారిపాలెంతో పాటు పలు గ్రామాల్లో కేక్ కట్‌చేసి స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి మండలంలో శనివారం నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. మండలంలోని వెల్లటూరు, కనుమలచెరువు, సరికొండపాలెం, బొల్లాపల్లి, రావులాపురం, గండిగనుమల, మేళ్లవాగు, గరికపాడు తదితర గ్రామాల్లో జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

వినుకొండలో....

వినుకొండ(నూజెండ్ల): మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 74వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్, ఏనుగుపాలెం రోడ్డు, హనుమాన్ నగర్‌లలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ మహానేత రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యేగా పనిచేయడం అదృష్టమన్నారు.

అనంతరం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఐదు మండలాల ఎంపీపీ లు, సొసైటీ చైర్మన్‌లు, మార్కెట్ యార్డు చైర్మన్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే రూరల్ మండలంలోని విఠంరాజుపల్లి, బ్రాహ్మణపల్లి, నరగాయపాలెం, శివాపురం, చాట్రగడ్డపాడు, చీకటీగలపాలెం, కోటప్పనగర్ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే నూజెండ్ల మండలంలోని ఉప్పలపాడు, నూజెండ్ల, రెడ్డిపాలెం, గాంధీనగరం, రవ్వవరం, పాతకొత్తపాలెం, కొత్తకొత్తపాలెం, గొల్లపాలెం, తలార్లపల్లి, అ ప్పాపురం, మార్కెళ్లవారిపాలెం గ్రామాల్లో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో సొసైటీ అధ్యక్షులు అనుమోలు నాసరరెడ్డి, వినుకొండ ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి, నూజెండ్ల ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, ములకా రామతులసిరెడ్డి, మండల కన్వీనర్‌లు దండు చెన్నయ్య, న క్కా నాగిరెడ్డి, తుమ్మా వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, లేళ్ల అంజిరెడ్డి, జక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, గాదె నాగార్జునరెడ్డి, వంగూరి ప్రసాద్, కాల్వ రమణారెడ్డి, అంకిరెడ్డి, వంగ టి శ్రీనివాసరెడ్డి, అన్నెం అంజిరెడ్డి, లక్కిరెడ్డి కాశి రెడ్డి, వెంకట్రావు, పారెళ్ల వెంకటేశ్వర్లు, చిరంజీవి, గురవయ్య, చినబాలయ్య, రంగయ్య పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు.

వినుకొండలో పులిహోర పంపిణీ

వినుకొండ టౌన్: సంక్షేమ ప్రదాత, పేదలపాలిట పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని నియోజక వర్గ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పాత కాశిరెడ్డి వైద్యశాల వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వైఎస్సార్, యోగి వేమన చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, పులిహోర పంపిణీ చేశారు. అనంతరం సేవా సమితి అధ్యక్షులు ఆరె శివారెడ్డి, కార్యదర్శి పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, న్యాయవాది కర్నాటి చెన్నకేశవ రెడ్డి, మాజీ అధ్యక్షులు మూలే వెంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నూజెండ్ల ఎంపీపీ జయరామిరెడ్డి, వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త కృష్ణారెడ్డి, 31వ వార్డు కౌన్సిలర్ మునగాల లక్ష్మీరెడ్డి, ట్రెజరర్ యారం రామిరెడ్డి, గౌర్నింగ్ బాడీ సభ్యులు ఎం. సుబ్బారెడ్డి, ఎం. దశరథ రామిరెడ్డిలతోపాటు సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఈపూరులో...

ఈపూరు: మండలంలోని కొండ్రముట్ల, అంగలూరు, కొచ్చర్ల, వనికుంత, ఇనిమెళ్ల, ముప్పాళ్ల, బొమ్మరాజుపల్లి తదితర గ్రామాల్లో వైఎస్సార్ 74వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజన్న అమలు చేసిన పథకాల గురించి పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. అనంతరం కేకులు కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: రాష్ట్ర చరిత్రలో జనరంజక పాలనతో అందరి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మున్సిపల్ వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చెప్పారు. వైఎస్సార్ 74వ జయంతిని పురస్కరించుకుని గణపవరం పోలేరమ్మ గుడి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తూబాడులో ఎంపీపీ తలతోటి రాణి, మద్దూరి కోటిరెడ్డి ఆధ్వర్యంలో, సాతులూరులో గద్దె బ్రదర్స్, మాజీ సర్పంచ్ పోపూరి వింధ్యారాణి, పాటిబండ్ల శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాదెండ్లలో జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, రామకృష్ణ, చిరుమామిళ్లలో సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, కోటిరెడ్డి, బుక్కాపురంలో జగనన్న సురక్ష మండల కన్వీనర్ రవికుమార్, అప్పాపురంలో మాజీ ఉపాధ్యక్షుడు కోయలమూడి సాంబశివరావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.కార్యక్రమాల్లో కౌన్సిలర్లు సుధాకర్, మాజీ సర్పంచ్ సుందరరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాట్రు రమేష్, నాదెండ్ల, తూబాడు సొసైటీల అధ్యక్షులు మంగు ఏడుకొండలు, కురుకుంట్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం, అల్పాహారాల పంపిణీ

యడ్లపాడు: మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్ని శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. యడ్లపాడు గ్రామంలోని రాజీవ్‌గాంధీ బొమ్మసెంటర్లో గ్రామపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పిడతల దయాసాగర్, ఎంపీటీసీ కీర్తి అరుణ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, మాదం శ్రీను, యు.నాగమల్లేశ్వరావు, బండ్ల అశోక్, వార్డు మెంబర్లు షేక్ షాజహాన్, బాజీ, కర్నాటి సుబ్బారావు, కట్టా నాగార్జున పాల్గొన్నారు. ఉన్నవ గ్రామంలో మర్రిపాలెం సొసైటీ చైర్మన్ ఓ పూర్ణయ్య ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్, ఎస్టీకాలనీ, ఉదయపూరి కాలనీ, సూర్యనగర్ కాలనీల్లో వైఎస్ 74వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ విగ్రహానికి పాలభిషేకం చేసిపూలమాలలు వేశారు. అనంతరం అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దంటూ ఏసోబు, రామారావు, గుత్తి సింగయ్య, నిమ్మగడ్డ జగన్ మోహన్‌రావు, గల్లా ప్రభాకర్, సామినేని రాఘవయ్య, వైఎస్ సర్పంచ్ చాగంటి శ్రీధర్ పాల్గొన్నారు. కొత్తపాలెం గ్రామంలో సర్పంచ్ ఎం.సుబ్బారావు, పార్టీ నాయకులు మానం సాంబయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మైదవోలు రోడ్డులో...

యడ్లపాడు గ్రామంలోని మైదవోలు రోడ్డులో పార్టీ నాయకులు చల్లా యజ్ఞేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ బాష, బివి రెడ్డి, రామకృష్ణారెడ్డి, కల్లూరి బుల్లయ్య, ముద్దుల హరి, ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, గొంటు శ్రీనివాసరెడ్డి, వైఎస్ కరిముల్లా, చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

ప్రతి పేదవాని గుండెల్లో వైఎస్సార్



రొంపిచర్ల చెరువుగట్టు సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

రొంపిచర్ల: ఇప్పటికీ ప్రతి పేదవాని గుండెల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బ్రతికే ఉన్నాడని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని కొనకంచివారిపాలెం, రొంపిచర్ల, ఆరేపల్లి, బుచ్చిపాపన్నపాలెం గ్రామాల్లో శనివారం నిర్వహించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రొంపిచర్ల వరసిద్ధి వినాయకుని ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం చెరువుగట్టు సెంటర్, గోగులపాడు రోడ్డు, సచివాలయం, లైబ్రరీ, టీటీడీ కళ్యాణమండపం, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, బొడ్డురాయి సెంటర్‌లలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని పూలమాలలు వేసి కేక్‌లు కట్‌చేసి నివాళి అర్పించారు. అలాగే కొనకంచివారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వి.రెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

చీరల పంపిణీ



నరసరావుపేట ఈస్ట్: మహానేత, డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం మోర్ సెంటర్‌లో డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. కేక్ కట్‌చేసి అక్కడివారికి మిఠాయిలు అందచేశారు. రాజన్న సేవలను కొనియాడారు.

క్లుప్తంగా

పచ్చదనంగా మారనున్న కొండవీడు

600 మొక్కల్ని అందించిన దాతలు



యడ్లపాడు: మండలంలోని కొండవీడు కోటను పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి ఎస్ రామచంద్రరరావు కొండవీడును శనివారం సందర్శించారు. కొండవీడు-నగరవనం కార్యక్రమంలో కొండపై నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల్ని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో కలిసి కొండపై కొబ్బరి మొక్కల్ని నాటారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో రామచంద్రరావు మాట్లాడుతూ వర్షా కాలంలో విరివిగా వివిధ రకాల పూలలు, పండ్ల, ఔషధ మొక్కలు ఏర్పాటు చేయాలని ఆదేశాలకు అనుగుణంగా దాతల నుంచి వివిధ రకాల మొక్కల్ని తెప్పించినట్లు వెల్లడించారు. గుంటూరు సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, ఎవర్‌గ్రీన్ ఎర్త్ ఫౌండేషన్ అందించిన బౌహినియా, డెలోనిక్స్, పెల్టోఫోరమ్, కొబ్బరి తదితర 600 మొక్కలను కొండ వీడుకు తెప్పించి నిర్దేశించిన ప్రదేశాల్లో నాటేందుకు సిద్ధం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకటరమణ, బీట్‌ఆఫీసర్ పి.రాజు, సిబ్బంది ఉన్నారు.

శావల్యాపురం ఎస్‌ఐగా తిరుపతిరావు



శావల్యాపురం: మండల ఎస్‌ఐగా తుళ్లూరి తిరుపతి రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన పల్నాడు జిల్లా సీసీఎస్ క్రైం బ్రాంచ్ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు. గతంలో ప్రకాశం జిల్లా లింగసముద్రం, ఒంగోలు టౌన్ పోలీసు స్టేషనుల్లో విధులు నిర్వహించారు. ఈసందర్భంగా విలేకర్ల సమావేశంలో ఎస్‌ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలు విషయంలో రాజీపడనని, అసాంఘిక కార్యాకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. పోలీసు అధికారుల సారథ్యంలో మండల ప్రజల సహకారంతో చట్టపరంగా ప్రతి ఫిర్యాదుదారుడు సకాలంలో న్యాయ సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సిబ్బంది పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ విధులు నిర్వహించిన ఎస్సై గల్లా రవికృష్ణ సాధారణ బదిలీపై బొల్లాపల్లి మండలానికి వెళ్లారు.

నేడే మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారం

ముఖ్య అతిథిగా ఆర్. కృష్ణయ్య

రొంపిచర్ల: స్థానిక మార్కెట్ యార్డు చైర్మన్‌గా బత్తుల చిన్నామ్మాయి, రామకృష్ణల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్ పార్టీ కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల రేవతితో పాటు పలువురు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పశువ్యాధి నిర్ధారణ కేంద్రం ప్రారంభం

వినుకొండ(నూజెండ్ల): రైతు దినోత్సవంలో భాగంగా పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన పశువ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పశుగ్రాస వారోత్సవాల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుట, పశుగ్రాసాల పెంపకం, పారా గ్రాస్, సూపర్ నేపియర్, హైబ్రీడ్ నేపియర్ ఎంత గానో రైతులకు మేలు చేస్తాయని తెలిపారు. పశుపోషకులు పచ్చగడ్డి సాగు చేయడానికి ప్రయత్నం చేయాల్సిందిగా సూచించారు. పాల ఉత్పత్తిని పెంచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. రైతులు పశు వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని ఉపయోగించుకుని సకాలంలో వ్యాధిని గుర్తించి నష్టపోకుండా పశువైద్యులు తెలియజేసిన విధంగా మందులు వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ప్రాంతీయ పశువైద్యాధికారులు డా.బి. సరోజాదేవి, పశు వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఆర్‌బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయం

రొంపిచర్ల: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరలా అధికారం చేపడుతుందని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి అన్నారు. మండలంలో తురుమెళ్ళ గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం, జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లా డారు. గ్రామ సర్పంచ్‌గా కాటం బ్రహ్మయ్య ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన కాటం బ్రహ్మయ్య ను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.



నరసరావుపేటలో నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోటప్పకొండ రెడ్లసత్రం వద్ద నివాళులు అర్పిస్తున్న సత్రం కమిటీ సభ్యులు



రవ్వవరంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వినుకొండలో పులిహోర పంపిణీ చేస్తున్న యోగి వేమారెడ్డి సేవా సమితి సభ్యులు

గాంధీజీ గ్రామస్వరాజ్యం సాకారం

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



స్థల దాతలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: గాంధీజీ కలల కన్నా గ్రామస్వరాజ్యం సాకారం కావటం మంచి శుభాపరినామమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం మండలంలోని కారుమంచి గ్రామంలో రూ. 62 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామసచివాలయ, రైతుభరోసా కేంద్రాల భవన సముదాయాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు సారథ్యంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. తొలిత గ్రామంలోని సత్రం సెంటరులో వైఎస్సార్ 74 జన్మదిన వేడుకలు సందర్భంగా విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళీ అర్పించారు. గ్రామంలో ప్రధాన కూడళీ మార్గంలో ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని టీడీపీ నాయకులు పార్టీ భవనంగా మార్చటం సిగ్గుచేటన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులతో చంద్రబాబు నాయుడు కుయుక్తులు చేయటాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతుభరోసా భవనాల నిర్మాణాల కోసం స్థలాలు వితరణ చేసిన కట్టా వెంకయ్య, కోమ్ముతోటి విజయ రత్నకుమారి, బొల్లా రామాంజినేయులు, బొల్లా శ్రీనివాసరావులు దంపతులను దుశ్శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాపరపు విశ్రాంతం, ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

ఎస్పీ రవిశంకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట ఈస్ట్: క్రమశిక్షణ, సమయపాలన, అంకిత భావంతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఎదగాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్ రెడ్డి ఆకాంక్షించారు. జమీందార్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం వాగ్దేవి డిగ్రీ కళాశాల 10వ వార్షికోత్సవంలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమిస్తూ తల్లిదండ్రులకు, గురువులకు గుర్తింపు తీసుకవచ్చే విధంగా ఎదగాలన్నారు. మహనీయుల జీవిత చరిత్రలు, వారు రాసిన పుస్తకాలను చదవటం ద్వారా స్ఫూర్తి పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా, క్రీడా రంగాలలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిటైర్డ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ భవనం ఆంజనేయరెడ్డి, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్స్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, డీఎస్పీ కె.వి.మహేష్, కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, ఓగూరి నాగేశ్వరరావు, ఇస్కేపల్లి కృష్ణకిశోర్, కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.